పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

డోర్నకల్ : మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న చైర్మన్ వీరన్న, కమిషనర్ నరేశ్ రెడ్డి

డోర్నకల్/తొర్రూరు, సెప్టెంబర్ 18 : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరారు. చెత్తా, చెదారం, ప్లాస్టిక్ కవర్లు రోడ్లపై వేయకుండా పారిశుధ్య వాహనానికి అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఏఈ బాబు, వార్డు ఆఫీసర్ కృష్ణ పాల్గొన్నారు. అలాగే, స్వచ్ఛతా హీ సేవలో భాగంగా తొర్రూరు మున్సిపల్ కార్యాలయం, కళాశాలలో కమిషనర్, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ సిబ్బంది అన్నారం రోడ్డు శక్తిస్థల్‌లో ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురు జూనియర్ కాలేజీలో..

నెల్లికుదురు : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమాల్లో భాగంగా బుధవారం కళాశాల ఆవరణంలో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ అనిల్, అధ్యాపకులు కవిరాజు, రఘురాం, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నాగేశ్వర్‌రావు, సుభాష్, సుధాకర్, బాబు, సతీశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

వెంకట్రామ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : మానుకోట 16వ వార్డు బీఆర్ఎస్ కార్యదర్శి బానోత్ వెంకట్రామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవీందర్‌రావు పరామర్శించారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అలాగే, 31వ వార్డు కౌన్సిలర్ దాసరి అర్చికరవీశ్ నాయనమ్మ గురువమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కూడా ఎమ్మెల్సీ రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మంగళంపల్లి కన్న, ఎడ్ల వేణు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బోడపట్ల బాబు**, S/o : **నారాయణ**, **వయస్సు** : 49 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 1-97/2, గుండెపుడి గ్రామం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : మహబూబాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని మరిపెడ మండలం, గుండెపుడి రెవిన్యూ పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయితీ, నందు ఇ.నెం. 1-80/48 గల R.C.C. Roof House సంబంధిత స్థలం వైశాల్యం. 176-41, చ॥గ॥లు, R.C.C. Roof నిర్మాణ వైశాల్యం. 627.00 చ॥అ॥లు, A.C. Sheet Roof Toilets నిర్మాణ వైశాల్యం. 40-30 చ॥అ॥ మరియు అందుగల విద్యుత్ తదితర సమస్త ఫిట్టింగ్స్ యుక్తముగా డాక్యుమెంట్ **నెం. 2679/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : బి.రమేష్ గారి ఇల్లు, **ఉత్తరం** : ఎస్.వెంకన్న గారి ఇల్లు, **దక్షిణం** : భిక్షం గారి ఇల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మరిపెడ, సెప్టెంబర్ 18 : రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు నలమాస అరుణ సూచించారు. బుధవారం జ్యోతిబా పూలే గురుకులంలో ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలు, బాలికలు 1098, 181, 100, 1930 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి పాల్గొన్నారు.

అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలి

- వరద బాధితులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

మహబూబాబాద్ రూరల్ : జిల్లా అధికారులతో వరద నష్టంపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : జిల్లాలోని అధికారులు ప్రజలతో మమేకమై, అంకిత భావంతో పని చేయాలని పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి వరదల కారణంగా తీసుకున్న చర్యలు గురించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని 136 చెరువులు, 15 ఆర్అండ్‌బీ రోడ్లు, 2,196 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, వాటికి వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. వరదల వల్ల రోడ్డు మార్గాలు పూర్తిగా దెబ్బన్నాయని, ప్రజలకు వెంటనే రవాణా మార్గాల సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఏడు గ్రామాల్లో విద్యుత్, తాగునీరు, శానిటేషన్ సమస్యలు పరిష్కరించి, వైద్య శిబిరాలు వెంటనే నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలను మాఫీ చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో మరోసారి సర్వే చేసి, పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ లోప్పో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

గంగారం : ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి నిత్యం పని చేస్తానని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మండల పరిధిలో అధికారులతో కలిసి ఆమె పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా రూ.80లక్షలతో వెంకమ్మగుంపు తారురోడ్డు రెన్యువల్, రూ.80లక్షలతో బర్లగుంపు తారురోడ్డుకు రెన్యువల్, రూ.20కోట్లతో గంగారం నుంచి కామారం వరకు డబుల్ రోడ్డు, రూ.3.5లక్షలతో కోమట్లగూడెం పెద్ద చెరువు బ్రిడ్జి, రూ.3.60లక్షలతో మర్రిగూడెం పెండ్లివాగు బ్రిడ్జి పనులకు ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు మంత్రి సీతక్కకు సమస్యలు విన్నవించారు. ఇటీవల వర్షాలకు మక్కజొన్న పంటలు మురుగు రోగంతో నాశనమయ్యాయని, పంట నష్టపై వ్యవసాయశాఖ అధికారులు సర్వే చేయలేదని తెలిపారు. దీంతో అధికారులతో మీటింగ్ నిర్వహించి సర్వే చేయిస్తానని మంత్రి తెలిపారు. కోమట్లగూడెం గ్రామంలో రైతులు పోడు సాగు కోసం శుభ్రం చేసిన భూములను అటవీశాఖ అధికారులు ట్రెంచ్‌లు తీసి మొక్కలు నాటారని తెలపగా వాటిపై కూడా సర్వే చేయించి న్యాయం చేస్తానని సీతక్క చెప్పారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రమ, మాజీ ఎంపీపీ సరోజన, డీఈ రాజలింగం, తహసీల్దార్ రాము, ఎంపీడీవో అప్పారావు, డీఎస్పీ తిరుపతిరావు, సీఐ బాబురావు, ఎస్సైలు రవికుమార్, కుశకుమార్ పాల్గొన్నారు

ఓటరు మార్పులు ఆన్‌లైన్‌లోనే చేయాలి

మాట్లాడుతున్న అధికారి సుదర్శన్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు బీఎల్‌వోలు యాప్‌ను వినియోగించి పూర్తిగా ఆన్‌లైన్‌లో మాత్రమే సరి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులు, ఎలక్ట్రోరోల్ నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటా సర్వే నిర్వహించి, ఓటరు జాబితా ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. 15 వందల ఓటర్లు దాడిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. తరచూ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ తాగు నీరు, మరుగుదొడ్లు, ప్రహరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డేవిడ్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

బయో మైనింగ్‌తో చెత్త శుద్ధి

మాట్లాడుతున్న కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, సెప్టెంబర్ 18 : తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీకి త్వరలో అడుగులు పడనున్నాయని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో హచ్చుతండా సమీపంలో బయో మైనింగ్ కోసం స్థలం పరిశీలించినట్లు తెలిపారు. ఈ బయో మైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. చెత్త వ్యర్థాలు వివిధ దశల్లో శుద్ధి చేసి, చివరగా బయో ఎర్త్‌ను జీవ ఎరువుగా వినియోగించేందుకు రూ.1.10కోట్ల వ్యయంతో ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. రోజుకు 350 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేయనున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ వెంకట రమేశ్ తెలిపారు. మూడు యంత్రాల ద్వారా రాత్రింబవళ్లు చెత్త శుద్ధి జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ, సెప్టెంబర్ 8 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వర్‌రావు సూచించారు. పీహెచ్‌సి పరిధిలోని ఎల్లంపేట, పురుషోత్తమాయగూడెం, చిల్లంచర్ల ఆరోగ్యకేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీపీ, షుగర్ పేషంట్ల రిజిస్టర్లను పరిశీలించారు. బాధితుల డేటాను నెలనెలా ఆన్‌లైన్ చేసి, మందులను అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కృష్ణ, ఆచార్యులు, పల్లె దవాఖానా సిబ్బంది సతీశ్, ఉపేంద్ర, హుస్సేన్, పద్మ, మహబూబా ఉన్నారు.

ప్రకృతికి పూజలు చేస్తున్న ఆదివాసీలు

ఘనంగా ఆదివాసీల పెద్దల పండుగ

గూడూరు, సెప్టెంబర్ 18 : ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పెద్దల పండుగను లైన్‌తండా అటవీప్రాంతంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మేడారం జాతర తర్వాత అత్యంత పవిత్రంగా ఏటా సెప్టెంబర్‌లో వచ్చే ఉత్తర కార్తె మొదటి బుధవారం ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రకృతికి మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తగా పెళ్లయిన జంటలను తమ సామాజికవర్గంలో గిరిజనులు కలుపుకున్నారు. కార్యక్రమంలో పెద్దలు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, వీరయ్య, భద్రయ్య, సమ్మయ్య, ప్రభాకర్, వెంకన్న, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ఇనుగుర్తి, సెప్టెంబర్18 : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో ఎస్‌కే హుస్సేన్ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎండీ నబీ, రహీం, జలీల్, యాకూబ్‌పాషా, ఇమాం, మహబూబ్ పాషా, రసూల్, పరుపాటి రాజేందర్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ చేయూత

బియ్యం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గూడూరు, సెప్టెంబర్ 18 : మండలంలో ఇటీవల ఎస్‌కే అజీజ్, ఎస్‌కే మహబూబ్ పాష మృతిచెందగా బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మాజీ మండల కోఆప్షన్ రహీం, నాయకులు కతార్‌సింగ్, ఏదునూరి వెంకన్న, సంపంగి రాములు, భూక్యా సురేశ్, రాజారాం, కుమార్, హైమద్, రాములు, వెంకన్న, రాం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్‌లను నిరసిస్తూ ఈ నెల 23న బ్లాక్ డేను నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో యాకయ్య, సంపత్ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న టీచర్లు

నర్సింహులపేట, సెప్టెంబర్ 18 : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, పని చేసే చోట విద్యార్థులను తీర్చిదిద్దాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పూర్ణచందర్ అన్నారు. బుధవారం మండలంలోని పడమటిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు హెచ్ఎం వీరేందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన లింగానాయక్, వెంకటేశ్వర్లు, కల్పన, రాములును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్, శేఖర్, తిరుపతి, వెంకన్న, సీఆర్పీలు రవి, శేషుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అసభ్యకర మెసేజ్

వార్డెన్‌కు దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థినికి ఓ వార్డెన్ అసభ్యకర పదజాలంతో మెసేజ్‌లు చేయడంతో అతడికి దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం జరిగింది. పట్టణంలోని గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినికి అదే పాఠశాల హాస్టల్‌లో వార్డెన్‌గా పని చేస్తున్న అబ్రహం సెల్‌ఫోన్‌తో అసభ్యకరంగా మెసేజ్ చేశాడు. బుధవారం సమాచారం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, వారి బంధువులు కలిసి పాఠశాలకు వచ్చి అబ్రహానికి దేహశుద్ధి చేశారు. వెంటనే అక్కడ ఉన్న టీచర్లు వార్డెన్‌ను రూమ్‌లోకి తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరస్పాండెంట్ కమ్మగాని కృష్ణమూర్తిని వివరణ కోరగా వరదల సమయంలో విద్యార్థులకు సెలవులు ఇచ్చామని, ఆ సమయంలో ఫోన్‌లో చాటింగ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడుతున్నామని చెప్పారు.

సావిత్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

పూర్ణపు సావిత్రికి నివాళి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : సీపీఎం సీనియర్ నాయకుడు పూర్ణపు సోమయ్య సతీమణి సావిత్రికి పలువురు నివాళులర్పించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో ప్రజా సంఘాలతో కలిసి సావిత్రి సంతాప సభ నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు పలువురు ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, గిరిజన కోఆపరేటివ్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

'ఆశ్రమ పాఠశాలలో టీచర్లను నియమించాలి'

గూడూరు, సెప్టెంబర్18 : మండలంలోని మట్టివాడ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా ఇంగ్లిష్ టీచర్‌ను ప్రభుత్వం నియమించలేదు. దీంతో 9, 10వ తరగతి విద్యార్థులు 32 మంది ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలా అయితే, 10వ తరగతిలో ఎలా ఉత్తీర్ణత సాధిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాగా, ఇదే పాఠశాలలో బయోసైన్స్ బోధించే ఉపాధ్యాయుడు కూడా గత ఆగస్టులో ఇతర పాఠశాలకు వెళ్లడంతో ఆ సబ్జెక్టు బోధించే వారు లేకుండా పోయారు. వెంటనే తమకు ఉపాధ్యాయులను కేటాయించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

'ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని బీఎస్‌యూ, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద శశికుమార్, అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ సీట్లను రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేయకుండా తనకు అనుకూలంగా ఉన్న వారికి సీట్లు కేటాయిస్తున్నాడని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టాలని కోరారు.

'విద్యారంగంలో మార్పులపై ఉపాధ్యాయులతో చర్చించాలి'

గూడూరు, సెప్టెంబర్18 : విద్యారంగంలో చేసే మార్పులపై ఉపాధ్యాయులతో చర్చించి నిర్ణయాలను తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 9,10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యా సంస్థల వల్ల నష్టపోతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోమ విష్ణువర్ధన్, మహబూబ్ ఆలీ, సోమ రవి, నర్సయ్య, ఈక ఆది నారాయణ, ఉదయ్‌కిరణ్, కార్తీక్ పాల్గొన్నారు.

శేఖర్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర : శేఖర్ సంతాప సభలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

పెద్దవంగర, సెప్టెంబర్18 : శేఖర్ మృతి జర్నలిస్టు లోకానికి, సమాజానికి తీరని లోటని, తన గ్రామం అభివృద్ధికి పట్టుదలగా, మొండిగా వ్యవహరించేవాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం చిన్నవంగర గ్రామంలో జర్నలిస్ట్ సోమశేఖర్ అలియాస్ శేఖర్ సంతాప సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి హాజరై శేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సమాజానికి, ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ శేఖర్ ఎన్నో విధాల సేవలు అందించారన్నారు. ఆయనను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. శేఖర్ వంటి జర్నలిస్టులు నేటి సమాజంలో దొరకడం చాలా కష్టమన్నారు. శేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, సీపీఐ(ఎంఎల్) నాయకులు చంద్రన్న, రవి, పీడీఎస్‌యూ మాజీ నాయకులు రమేశ్, ఎస్ఎల్ పద్మ, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, బీఆర్ఎస్ నాయకులు సుధీర్, సమ్మయ్య, రాము, శ్రీనివాస్, సోమయ్య, సాదు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తొర్రూరు : మండలంలోని పలు గ్రామాల్లో బాధితులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. జమస్తాన్‌పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మదన్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, అమ్మాపురం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి తాత ముద్దం చెన్నకృష్ణారెడ్డి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కంఠాయపాలెం గ్రామానికి చెందిన ఫీల్ అసిస్టెంట్ రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. పట్టణ కేంద్రంలోని భూసాని ఉప్పలయ్య తమ్ముడు భూసాని వెంకన్నతోపాటు పంచాయతీ కార్యదర్శి అశోక్ మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు కుర్ర శ్రీనివాస్, నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ధరావత్ జైసింగ్, శీలం లింగన్నగౌడ్, లేగల వెంకట్‌రెడ్డి, మహంకాళి భూపతి, బాలునాయక్, అరుణ్‌నాయక్, తొర్రూరు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు తదితరులు ఉన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

కురవి : బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రెడ్యానాయక్

కురవి(సీరోలు)/డోర్నకల్/దంతాపల్లి, సెప్టెంబర్ 18 : పలువురు బాధితులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బుధవారం పరామర్శించారు. సీరోలు మండలంలోని కాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పంజాల లింగమూర్తి ఇటీవల మృతి చెందగా దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, కాంపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు పిప్పళ్ల మల్లయ్య కొన్ని రోజుల క్రితం తుంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటికి రాగా ఆయనను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, పెద్ది వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ బోజునాయక్, పెద్ది అనిల్, భోగ వెంకన్న, మల్లయ్య, రేపాల శేషు, శ్రీధర్, నరేశ్, ఉపేందర్, సంజయ్ ఉన్నారు. కాగా, సీరోలు మాజీ ఎంపీటీసీ బోజు నాయక్‌కు మాజీ